నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# మెదక్

సోమవారం 20 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 20, 2023

MEDAK

పేజీలు : 12
PAGES




మాసాయిపేట ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

# ప్రతిపక్షాలవి పచ్చి అబద్ధాలు

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమం సాధ్యం

12

- ఆచరణ సాధ్యం కాని ఆరు గ్యారెంటీలు
- పదవులు పొందడానికే కాంగ్రెస్ అబద్ధాల ప్రచారం
- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**ఆచరణ సాధ్యం కాని** గ్యారెంటీలతో అబద్ధపు హామీలిస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక వాగ్దానాలు చేస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమం కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమవుతాయని నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మాసాయిపేట, మండలంలోని స్టేషన్ మాసాయిపేట, అచ్చంపేట, హకీంపేట గ్రామాల్లో వారిరువురు కలిసి ప్రచారం చేశారు. *- వెల్దుర్తి, నవంబర్ 19*







# కరెంట్ జోలికొస్తే షాకిస్తాం!

- వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని రైతుల ధ్వజం
- అహంకార పూరిత వ్యాఖ్యలు మానుకోవాలని హితవు
- చిన్న, సన్నకారు రైతులపై భారం మోపే కుట్రలని ఆవేదన
- సీఎం కేసీఆర్ విజన్‌తో విద్యుత్ రంగం బలోపేతం
- నాటికి నేటికి జమీన్ ఆస్మాన్ ఫరక్
- 24/7 నిరంతర కరెంట్‌తో హ్యాపీగా పల్లెలు, పట్టణాలు
- జిల్లాలో 1.10 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి

## పీసీసీ అధ్యక్షుడి వ్యాఖ్యలపై రైతుల మండిపాటు

**వ్యవసాయానికి బీఆర్ఎస్ ప్రభుత్వం** ఇస్తున్న 24గంటల ఉచిత కరెంట్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న అడ్డగోలు వ్యాఖ్యలపై జిల్లా రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. కనీసం అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నాడని రైతులు విమర్శిస్తున్నారు. ముందు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్‌రెడ్డి.. దాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరో కొత్త పల్లవి అందుకున్నారు. ప్రస్తుత వ్యవసాయ రంగంలో సాధ్యమే కానీ 10 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటర్లు వాడితే మూడు గంటలు చాలదా అని మరో ట్విస్టును ఆయన ముందుకు తెచ్చారు. మూడు గంటల కరెంట్ ఎలా సరిపోతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోటర్ల భారం ఎలా భరిస్తారని నిలదీస్తున్నారు. సమైక్య పాలనలో అరకొర కరెంట్‌తో ఇక్కట్లు పడ్డ ప్రజలకు ఇవాళ ఆ ఇబ్బందులు తొలిగాయి. కేసీఆర్ విద్యుత్ రంగంలో చేపట్టిన సంస్కరణలతో నాణ్యమైన కరెంట్ అందుతున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్‌తో స్వరాష్ట్రంలో విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయి. మెదక్ జిల్లాలో 1.10 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి.

– సిద్దిపేట, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్య పేజీల్లో..

2

# మూడు గంటలు కావాలా.. మూడు పంటలు కావాలా?



తూప్రాన్ మండలం ఇస్లాంపూర్‌లో ఎండ్ల బండిపై ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రచారం

## కాంగ్రెస్ వస్తే చీకటి బతుకులే...

- కొత్త బిచ్చగాడు పొద్దెరగడన్నట్లుగా ప్రతిపక్షాల తీరు
- ఎన్నికలొస్తేనే ప్రజలు గుర్తొచ్చారా..?
- అఖండ మెజార్టీతో సీఎం కేసీఆర్‌ను గెలిపించాలి
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి,
- రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి



మెదక్ మండలం రాజ్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న పద్మాదేవేందర్ రెడ్డి

# ఆగం కావద్దు.. ఆలోచించి ఓటేయాలి

## బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ పక్కా

- ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- ఆచరణ సాధ్యంకాని కాంగ్రెస్ మ్యానిఫెస్టో
- సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం
- అభివృద్ధి చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాల విమర్శలు
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి
- ప్రచారంలో బీఆర్ఎస్‌కు నీరాజనం

12

**రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకం** అందని ఇల్లు లేదని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ మండలంలోని వెంకటపూర్, రాజ్‌పల్లి, తిమ్మక్కపల్లి, బాలనగర్, సంగాయిగూడాతండా, జనకంపల్లి, చిట్యాలా, పెద్దబాయి తండాల్లో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికలు వచ్చాయని ఆగం కావద్దని.. ఆలోచించి ఓటేయాలని సూచించారు. తనకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ఎప్పటిలానే మోసపూరిత మ్యానిఫెస్టోను ప్రకటించదని విమర్శించారు. 24గంటలు కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్‌కు ఓటేస్తారో, 3 గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్‌కు ఓటేస్తారో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు.

*– మెదక్ రూరల్, నవంబర్ 19*